అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people

ఆదివారం 24, మే 2026 | సంపుటి :03 | సంచిక :107 | పేజీలు :05 | వెల ₹5

## మంటల్లో పడి రైతు మృతి

- బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

03





# ఎండను సైతం లెక్కచేయకుండా..

- సరస్వతి అంత్య పుష్కరాలకు క్రమంగా పెరుగుతున్న భక్తులు
- ఘాట్ లో వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు
- ప్రత్యేక ఆకర్షణగా నవరత్న మాలా హారతి

04

సరస్వతీ అంత్య పుష్కరాలకు కాళేశ్వరం త్రివేణి సంగమంలో భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతోంది. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు ఉచిత షటిల్ సర్వీసులు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు కాళేశ్వరం ప్రధాన ఆలయాన్ని సందర్శించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

– అక్షరదర్బార్, కాళేశ్వరం

## డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

- ఆర్డీఓలుగా హనుమకొండకు వెంకటేష్
- పరకాలకు వెంకన్న, ములుగుకు నిర్మల

అక్షరదర్బార్, హనుమకొండ: ఆరుగురు డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆరుగురిలో ఎస్ కిరణ్ ప్రకాష్, ఆర్ వీ రాధాబాయి, డీఎస్ వెంకన్న, ఎన్ నిర్మల, ఎన్ వెంకటేశ్, కే నారాయణ ఉన్నారు. వీరిలో కిరణ్ ప్రకాష్ జనగామ జిల్లా స్టేషన్ ఘనపురం ఆర్డీవో, రాధా బాయి కుడా ఎస్ డీసీ, డీఎస్ వెంకన్న హనుమకొండ జిల్లా పరకాల ఆర్డీఓ, ఎన్ నిర్మల ములుగు ఆర్డీఓ, ఎన్ వెంకటేష్ హనుమకొండ ఆర్డీఓగా నియమితులయ్యారు. పరకాల ఆర్డీవోగా పనిచేసిన డిప్యూటీ కలెక్టర్ కె నారాయణ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి లోకేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. డీఎస్ వెంకన్న స్టేషన్ గణపురం ఆర్డీఓగా, వెంకటేష్ ములుగు ఆర్డీఓగా పని చేశారు.

# నియోజకవర్గానికి 2 వేలు

- రెండో విడత రాష్ట్రంలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు
- జూన్ 1న సిర్పూర్ కాగజ్ నగర్ లో ప్రారంభించనున్న సీఎం
- పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ఇళ్ల మంజూరు పత్రాలు
- గోదావరి పుష్కరాల పనులకు రూ.వేయి కోట్లు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం
- వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు




రాష్ట్రంలో రెండో విడత కింద 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను కేటాయించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం జరిగిన మంత్రిమండలి సమావేశం ఇందిరమ్మ ఇండ్లతో పాటు పలు కీలక అంశాలకు ఆమోదముద్ర వేసింది. జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ముఖ్యమంత్రి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.

–అక్షరదర్బార్, హైదరాబాద్

04

# ఓటర్ల మ్యాపింగ్‌లో మహబూబాబాద్ ఫస్ట్

### 92.24 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించాం.. కలెక్టర్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముందస్తు సన్నాహాల్లో భాగంగా చేపట్టిన ఓటర్ల మ్యాపింగ్‌లో మహబూబాబాద్ జిల్లా 92.24 శాతంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె అనిల్ కుమార్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా యొక్క సమగ్రతను కాపాడడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక సవరణలు చేపడుతున్నట్లు తెలిపారు. 2002, 2025 రెండు ఓటరు జాబితాల్లోనూ పేర్లు ఉన్న ఓటర్లు తమ ఆధారాల కోసం ఎలాంటి ధ్రువపత్రాలు చూపాల్సిన అవసరం లేదని, అయితే ప్రస్తుతం జరుగుతున్న మ్యాపింగ్‌లో మాత్రం తగిన ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

–అక్షరదర్బార్, మహబూబాబాద్

02



# యాదగిరిగుట్టలో వేద పాఠశాల



03

- భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రూ.99.55 కోట్లతో పలు ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

# ఓటర్ల మ్యాపింగ్‌లో మహబూబాబాద్ ఫస్ట్

**92.24 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించాం.. కలెక్టర్**



అక్షరదర్బార్, మహబూబాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముందస్తు సన్నాహాల్లో భాగంగా చేపట్టిన ఓటర్ల మ్యాపింగ్‌లో మహబూబాబాద్ జిల్లా 92.24 శాతంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె అనిల్ కుమార్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా యొక్క సమగ్రతను కాపాడడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక సవరణలు చేపడుతున్నట్లు తెలిపారు. 2002, 2025 రెండు ఓటరు జాబితాల్లోనూ పేర్లు ఉన్న ఓటర్లు తమ ఆధారాల కోసం ఎలాంటి ధ్రువపత్రాలు చూపాల్సిన అవసరం లేదని, అయితే ప్రస్తుతం జరుగుతున్న మ్యాపింగ్‌లో మాత్రం తగిన ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**- వలసల నివారణ.. అర్హులకే ఓటు హక్కు**

ప్రజలు తరచుగా వలసలు వెళ్లడం వల్ల ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. దీనివల్ల కొందరు ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో నమోదు కావడం, మరణించిన వారి పేర్లు అలాగే ఉండడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో బిఎల్వోలు భారత్ ఎన్నికల చట్టం ప్రకారం పకడ్బందీగా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నారని తెలిపారు. అర్హుడైన ఏ ఒక్క పౌరుడు కూడా ఓటరు జాబితా నుండి తప్పిపోకూడదని, అలాగే ఏ అనర్హుడు కూడా ఇందులో చేరకూడదనే ముఖ్య లక్ష్యంతోనే ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సమగ్ర సవరణను ప్రకటించిందని కలెక్టర్ వివరించారు. ఈ ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియ విజయవంతం కావడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు మార్నేని వెంకన్న, సురేష్‌నాయుడు, శ్యామ్ లోయ శర్మ, చక్రపాణిలతో పాటు కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏఓ) పవన్ కుమార్, సూపరింటెండెంట్లు కిరణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# డెడ్ లైన్ 28

**- భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ పూర్తికి ఆదేశాలు**




అక్షరదర్బార్, హనుమకొండ: భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ పురోగతిపై శనివారం హైదరాబాద్ నుంచి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల(రెవెన్యూ)తో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ ఎన్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఈ నెల 28వ తేదీ నాటికి మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయ విధానంలో మార్కెట్ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. హన్మకొండ జిల్లాలో భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సవరణలు చేపడతామని అన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు





అక్షరదర్బార్, హనుమకొండ: ఆదివారం జరిగే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల నుండి ఐదు వందల మీటర్ల పరిధిలో నేడు ఉదయం 6 గంటల సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ చట్టాన్ని అనుసరించి గుమికూడడం, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ తెలిపారు.

# నేడు ఎంపీ వేంకు సన్మానం



అక్షరదర్బార్, హనుమకొండ: ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు హనుమకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ సెంటర్ లో జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ కమిటీ సభ్యులు, డీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాజేందర్ రెడ్డి పార్టీ శ్రేణులను కోరారు.

# పద్మ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



అక్షరదర్బార్, వరంగల్: భారత ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మక పద్మ అవార్డులు–2027 కోసం అర్హులైన వ్యక్తుల నుంచి నామినేషన్లు/సిఫార్సులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తెలిపారు. 2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడనున్న పద్మ అవార్డుల కోసం అర్హులైన వ్యక్తుల నుండి నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను ప్రశంసాపత్రాలతో కలిసి జూన్ 30లోగా సమర్పించాలని సూచించారు. ఈ విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని కోరారు. గణతంత్ర దినోత్సవం–2027 సందర్భంగా ప్రకటించనున్న పద్మ అవార్డుల కోసం కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ దరఖాస్తులను కోరిందన్నారు. అర్హత కలిగిన వ్యక్తుల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు సంబంధించిన పూర్తి వివరాలు awards.gov.in లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా డా. మడికొండ శ్రీను

**మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిలకు కృతజ్ఞతలు**

అక్షర దర్బార్, పరకాల (మే 23): టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు డాక్టర్ మడికొండ శ్రీను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, పరకాల



ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, డీసీసీ చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయకులు ఒడితల ప్రణవ్ కుమార్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎస్సీ సెల్ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని డాక్టర్ మడికొండ శ్రీను స్పష్టం చేశారు.

# నేడే గీతాంజలి స్కాలర్‌షిప్ పరీక్ష

- విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే నిర్వహణ
- చైర్మన్ వేములపల్లి సుబ్బారావు

అక్షర దర్బార్, నర్సంపేట (మే 23): మారుమూల ప్రాంతాల విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకే మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో ఏటా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి తరగతిలోని మొదటి ఐదుగురు విద్యార్థులకు పాఠశాల ఫీజులో 50%, 30%, 20% రాయితీలు కల్పిస్తామన్నారు. ఈ నెల 24న (ఆదివారం) ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు వరంగల్ మెయిన్ రోడ్డులోని గీతాంజలి డీజీ పాఠశాలలో ఈ పరీక్ష జరుగుతుందని, 3వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ధాన్యం అన్‌లోడింగ్ త్వరగా పూర్తి చేయాలి

## రైస్ మిల్లుల్లో చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ ఆకస్మిక తనిఖీలు

అక్షర దర్బార్, చిట్యాల (మే 23): అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియను రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ ఆదేశించారు. శనివారం మండలంలోని పలు రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా సందర్శించి, లారీల రాకపోకలను మరియు అన్‌లోడింగ్ పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం మిల్లర్లు, హమాలీలతో మాట్లాడి పనుల్లో ఆలస్యం కాకుండా ఉండేందుకు అదనపు కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద వాహనాలు ఎక్కువ సమయం వేచి ఉండటం వల్ల రైతులపై అదనపు ఛార్జీల భారం పడుతుందని, ఏ రోజు ధాన్యం ఆ రోజే అన్‌లోడ్ అయ్యేలా చూడాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా రైతులకు నీడ కొరకు షెడ్లు, చల్లని తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి


- నడికూడ ఎంపీడీవో ఆర్. రామకృష్ణకు వినతిపత్రం సమర్పణ

అక్షరదర్బార్, నడికూడ (మే 23): గ్రామాల అభివృద్ధి కోసం తాము అప్పులు చేసి పూర్తి చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నడికూడ మండల మాజీ సర్పంచుల ఫోరం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆర్. రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. 2019 నుండి 2024 వరకు గ్రామాల వృద్ధి కొరకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రకృతి వనాలు, పంచాయతీ భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు. అయితే 2023–24 సంవత్సరానికి సంబంధించిన బిల్లులు ఇంకా రాకపోవడంతో మాజీ సర్పంచులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఊర రవీందర్‌రావు, బోట్ల సంధ్య రవీందర్, సదానందం, రమేష్, రవీందర్ పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో వేద పాఠశాల

- భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రూ.99.55 కోట్లతో పలు ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అక్షరదర్బార్, యాదగిరిగుట్ట: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పాల్గొని భూమిపూజ చేశారు. వేద పాఠశాలతో పాటు టెంపుల్ సిటీ పరిధిలో రూ.99.55 కోట్లతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఈ సందర్భంగా ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో ఉన్నతంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. రూ.43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ వేద పాఠశాలలో సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్యను అందించనున్నారు. ఈ సముదాయంలో హోమాలు, యాగాలు నిర్వహించడానికి ప్రత్యేక శాలలతో పాటు ఒక గోశాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. వేద పాఠశాలకు భూమిపూజతో పాటు రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం, కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ.9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం, భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ.1.41 కోట్లతో రక్షణ పైకప్పు (కానోపీ) నిర్మాణం, రథశాల వైపు వాయవ్య దిశలో ఉన్న మాడవీధులకు అనుసంధానంగా రూ.1.35 కోట్ల అంచనా వ్యయంతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. యాదగిరిగుట్ట పర్యటనలో ఆయన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు.

# మంటల్లో పడి రైతు మృతి

- బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

అక్షరదర్బార్, రేగొండ: భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రేపాకపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పంట పొలాల్లో శనివారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో వ్యవసాయ భూమి వద్దకు పనుల నిమిత్తం వెళ్లిన రైతు చాగర్ల చంద్రమౌళి తగలబడుతున్న మంటల్లో ప్రమాదవశాత్తు పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందగానే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రేపాకపల్లి గ్రామానికి చేరుకున్నారు. మృత దేహాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వరి పొలాలలో గడ్డిని కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటువంటి అగ్నిప్రమాదాలు, ప్రాణ నష్టం కలిగించే ప్రమాదం ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వం నుంచి సహాయం



కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

# సౌకర్యాలు కల్పించని పెట్రోల్ బంక్‌లపై చర్యలు తీసుకోవాలి

## సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం సదరు పెట్రోల్ బంకును సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. బంకులో వినియోగదారులకు తాగునీరు, టాయిలెట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు వాహనదారులకు ఉచిత గాలి సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపించారు. ఎయిర్ మిషన్ ఉన్నా అది పనిచేయడం లేదని, పెట్రోల్ పోయించుకున్న వాహనదారులకు రశీదులు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి బంకు యజమానిపై చర్యలు తీసుకోవాలని మారేపల్లి మల్లేష్ కోరారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

## పనులను పరిశీలించిన శాయంపేట సర్పంచ్ కుక్కల సరోజన



అక్షర దర్బార్, శాయంపేట (మే 23): శాయంపేట మండలం తహరాపూర్ (మందారిపేట) గ్రామంలోని పోచమ్మ కుంట, తురుకకుంట ప్రాంతాలలో సాగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండుటెండల్లో పనిచేస్తున్న కూలీల దాహార్తిని తీర్చేందుకు చల్లని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. వేసవి తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయం 5 గంటల నుండి 10 గంటల లోపే పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్మికులకు చల్లటి తాగునీరు నిరంతరం అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. పనుల పరిశీలనకు వచ్చిన ఏపీఓ అనితతో సర్పంచ్ మాట్లాడి కూలీల వేతనాలను త్వరగా జమ చేయాలని, తొలగించిన జాబ్ కార్డుల పేద కుటుంబాలకు వెంటనే పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అజయ్, ఉపసర్పంచ్ రావుల శ్రీనివాస్, కుక్కల తిరుపతి, బడుగు సునీల్, గాజర్ల శంకర్ పాల్గొన్నారు.



## పాలిసెట్ ఫలితాలలో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

### రాష్ట్రస్థాయి ర్యాంకులతో ఘన విజయం..

### చైర్మన్ వేములపల్లి సుబ్బారావు హర్షం

అక్షర దర్బార్, నర్సంపేట (మే 23): విడుదలైన రాష్ట్ర స్థాయి పాలిసెట్ ఫలితాల్లో నర్సంపేటలోని గీతాంజలి విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులతో ఘన విజయం సాధించారు. పాఠశాల విద్యార్థి ఈ. రాజ వర్ధన్ 115 మార్కులతో రాష్ట్ర స్థాయి 247వ ర్యాంక్ సాధించగా, ఎం. అమృత వర్షిని 113 మార్కులతో 410వ ర్యాంక్, ఎస్.కే ఫాతిమా 110 మార్కులతో 903వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు అభినందిస్తూ.. పట్టుదలతో శ్రమిస్తే విజయం వెన్నంటి ఉంటుందని పేర్కొన్నారు. గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ విద్యార్థుల విజయాన్ని ప్రశంసించారు. తమ పిల్లల ఘన విజయం వెనుక గీతాంజలి పాఠశాల ఉత్తమ విద్యావిధానమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత కాలం రవీందర్ రెడ్డికి పరామర్శ

### ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎస్ఐ ప్రవీణ్, జర్నలిస్ట్ విష్ణు



అక్షరదర్బార్, మరిపెడ (మే 23): ఇటీవల గుండెపోటుకు గురై ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కురవి–సీరోలు–డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డిని శనివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. సిసిఎస్ ఎస్ఐ పిట్ల ప్రవీణ్, డోర్నకల్ ఎలక్ట్రానిక్ ప్రధాన కార్యదర్శి గండి విష్ణు స్వయంగా రవీందర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. రవీందర్ రెడ్డిని పరామర్శించిన వారిలో కురవి ఉపసర్పంచ్ నాగేశ్వరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి



అక్షరదర్బార్, పరకాల (మే 23): పరకాల పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన నిరుపేద వెల్దండి వెంకటేశ్వర్లు వడదెబ్బకు గురై శనివారం మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. నిరుపేద కుటుంబం కావడంతో మృతదేహాన్ని ఉంచేందుకు ఇబ్బంది కలగగా, పద్మశాలి చేనేత సంఘం సభ్యులు తమ సంఘ భవనంలో వసతి కల్పించారు. 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడదెబ్బతో మృతి చెందిన వెంకటేశ్వర్లు నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఎండల తీవ్రతకు ప్రాణాలు కోల్పోతున్న వడదెబ్బ బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు మంత్రి రాజేందర్, కార్యదర్శి మార్త బిక్షపతి, నాయకులు వావిలాల రవీందర్, బండారి కృష్ణ పాల్గొన్నారు.

# ఎండను సైతం లెక్కచేయకుండా..





- సరస్వతి అంత్య పుష్కరాలకు క్రమంగా పెరుగుతున్న భక్తులు
- ఘాట్ లో వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు
- ప్రత్యేక ఆకర్షణగా నవరత్న మాలా హారతి

అక్షరదర్బార్, కాళేశ్వరం : సరస్వతీ అంత్య పుష్కరాలకు కాళేశ్వరం త్రివేణి సంగమంలో భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతోంది. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు ఉచిత షటిల్ సర్వీసులు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు కాళేశ్వరం ప్రధాన ఆలయాన్ని సందర్శించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అలాగే శుభానంద దేవి, సరస్వతి మాతలను దర్శించుకుంటున్నారు.

ప్రతిరోజూ నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణం, ప్రత్యేక హోమాలలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సరస్వతి ఘాట్ వద్ద సాయంత్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హారతి అనంతరం సాంస్కృతిక కళా ప్రదర్శనలు, పండితుల ప్రవచనాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. వివిధ ప్రాంతాల నుండి స్వామీజీలు విచ్చేసి ప్రవచనాలు అందించడంతో భక్తుల రాక మరింతగా పెరుగుతోంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరా, చలువ పందిళ్లు, మిస్ట్ ఫాగ్ స్ప్రింక్లర్లు ద్వారా నీటి జల్లులు పడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ద్వారా భక్తులు సేదతీరుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహిస్తోంది.

# నియోజకవర్గానికి 2 వేలు

- రెండో విడత రాష్ట్రంలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు
- జూన్ 1న సిర్పూర్ కాగజ్ నగర్ లో ప్రారంభించనున్న సీఎం
- పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ఇళ్ల మంజూరు పత్రాలు
- గోదావరి పుష్కరాల పనులకు రూ.వేయి కోట్లు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం
- -వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు
- -కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు



అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలో రెండో విడత కింద 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను కేటాయించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం జరిగిన మంత్రిమండలి సమావేశం ఇందిరమ్మ ఇండ్లతో పాటు పలు కీలక అంశాలకు ఆమోదముద్ర వేసింది. జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ముఖ్యమంత్రి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలోని 24 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో కూడా 1 లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రిమండలి తీర్మానించింది. ఈ ప్రాంతంలో ఇంటి స్థలం ఉన్న వారు తక్కువగా ఉన్నందున నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే స్థలాలను గుర్తించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలో 15 వేల కుటుంబాలు పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నట్టు వివిధ సర్వేల్లో వెల్లడైన నేపథ్యంలో ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించాలని మంత్రిమండలి తీర్మానించింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ఈ వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.

### కాలేజీల్లో మధ్యాహ్న భోజనం

వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలంగాణలోని జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. 2027లో ప్రతిష్టాత్మక గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనుల కోసం రూ.1000 కోట్లు కేటాయించింది. తొలి విడత రూ.300 కోట్లు మంజూరు చేసింది. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు మంత్రివర్గం రూ.587 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలోని అన్ని డీసీఎంఎస్‌లను మార్క్‌ఫెడ్‌లో, అలాగే రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను హాకాలో విలీనం చేయాలని తీర్మానించింది.

### ఐదు లక్షల ఉద్యోగాలు

వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పాలసీ రూపకల్పన జరిగింది. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే దిశగా పాలసీ రూపొందించారు. యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో మంచి అవకాశాలు కల్పించాలని, ఇప్పటి వరకు ఎక్కువగా తయారీ రంగంపై దృష్టి ఉండగా, ఇకనుంచి ఇన్నోవేషన్, రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ (ఆర్అండ్ డీ) యూనిట్లను కూడా పరిశ్రమలుగా గుర్తించే విధంగా ఈ పాలసీలో మార్పు తీసుకురావాలని మంత్రిమండలి నిర్ణయించింది.